


# వాళ్లిద్దరూ-నేనూ

విహారి & శాలివాహన

✱ తాగటం తప్పని అననునేను. ఎంచే తంటే మంచీ—చెడూ, తప్పూ—ఒప్పూ ఇవన్నీ నమ్మకానికి సంబంధించిన విషయాలు. అయితే ఫ్యాషన్‌కి త్రాగటం మాత్రం నాకు సుతరామూ గిట్టదు. 'నన్నొదిలెయ్యండి' —తన ముందున్న గ్లాసును ప్రక్కకు నెట్టేడు, రాజారావ్,

వెన్నున చరచినట్లయింది.

రఘు నా కళ్లముందు మెదిలేడు. పదేళ్లనాడు—అతనన్న మాటలు ! సరిగ్గా యివే మాటలు !!

రఘు కాలేజ్ యూనియన్ సెక్రటరీగా గెల్చిన రోజున మంచిపార్టీ జరిగింది. జట్టుజట్టంతా కలిసి రఘుని మోసేశారు. రమ, వసంత, సునంద అయితే రఘుకి జై కొట టంలో పరిసరాలూ, తమ శరీరాలే మరచిపోయేరు. ఆ కోలాహలం తర్వాత శంకరం రూమ్‌లో చాలా రహస్యంగా 'వెట్‌పార్టీ' జరిగింది. నాతో యిప్పుడు రాజారావ్ అన్నమాటలే—ఆరోజు రఘు శంకరంతో అన్నాడు. సరిగ్గా యివే మాటలు!

రఘు మాటల్ని గేలిచేస్తూ ఆరోజు శంకరం అన్నాడు, 'అయితే ఫ్యాషన్‌కి తాగటం, ఆచారానికి తాగటమంటూ వున్నాయేరా రఘూ. అహ్, నాకు తెలీక అడుగుతున్నాన్లే'

నేనూ శంకరం మాటని బలపరుస్తూ,' 'అలాగయితే ఆచారానికే తాగరా పూర్ ఫెలో.' అన్నాను.

అంతా గొల్లున నవ్వేరు. రఘు చిన్న బుచ్చుకున్నాడు. అమ్మాయిల చూపులు అతన్ని మరీ బాధించినై.

'ఎందుకనోగానీ, నాకీ అలవాటంటే కాస్త అసహ్యం కూడా మూర్తిగారూ. ఇందులో ఏదో ప్లెజర్ వుందంటారు గానీ. ఐడోన్ట్ ఫైండ్ ఇట్..

రాజారావ్‌కేసి చూసి సన్నగా నవ్వు కున్నాను, అతను అదోలా మొహం చిట్లించుకుంటున్నాడు.

నా చేతులు 'బీహైవ్' మీదికి వెళ్లినై. మరో రౌండ్ పూర్తి చేశాను.

ఉన్నట్టుండి నా చూపులు రాజారావ్ చేతిమీద నిలిచినై, అతని కుడిచేతి వ్రేళ్ల మధ్యన సిగరెట్—కాలిపోతోంది. సిగరెట్ సగంవరకూ నుసి—అలాగే అంటిపెట్టుకుని వుంది. శంకరంకూడా ఇంతే. ఎంతసే పయినా సిగరెట్ నుసి విదిల్చేవాడు కాదు. ఎవరన్నా హెచ్చరిస్తే. 'ఇదో ఆర్ట్ బ్రదర్. సిగరెట్‌ని ఇలాగే తగలెయ్యాలి—జీవితాన్ని తగలేసినట్లు ! ఈ నుసివుంది చూశారూ —ఇది మనలో మిగిలిపోయే జీవితానుభవాలకి ప్రతీక' అంటూ చిత్రంగా నవ్వే వాడు. శంకరం నవ్వు ఎంత 'కేర్‌ఫ్రీ'గా వుండేది !

'రేపు మీరు 'ఛార్జ్' తీసుకుంటారన్న మాట.' రాజారావ్ నన్నీలోకంలో పడేశాడు.

'అవును.' అని, 'ఆల్‌రైట్. మీ మామూలు కూల్‌డ్రింక్ తీసికోండి పోదాం' అన్నాను.

'నో. థాంక్స్. ఈ వాతావరణంలో

కూల్‌డ్రింక్ పడదునాకు.'

'తుమ్మితే ఊడేముక్కు' అనుకుని, 'మొత్తానికి — పెద్దఫరమ్‌కి మేనేజర్ వయినా, నీ 'ప్రిన్సిపల్స్' మారలేదు.' అని నవ్వేను.

'ఏదో—మీదయ' అంటూ అతనూ నవ్వేడు.

బేరర్ చిల్లరనోట్లు, నాణేలూ వున్న సాసర్‌ని చూసేడు. నోట్లు తీసుకుని బయటికి నడిచేను.

'మళ్లీ కలుద్దాం. వస్తాను' అంటూ సెలవు తీసుకున్నాడు, రాజారావ్.

కారు స్టార్ట్ చేసేను. చల్లటిగాలి వీస్తోంది. ఏక్షణాన్నయినా వానని కుమ్మరించేట్టుంది, వాతావరణం.

కారు సాగిపోతోంది.

తన పి. ఏ. గా పనిచేసిన రాజారావ్ ఇవాళ మరో ఫరమ్‌లో మేనేజరు అదృష్టవంతుడు కనుకనే తమ కంపెనీని వదలి బయటికి పోయాడు.

రాజారావ్ మాటల్ని తలచుకుంటుంటే, రఘు శంకరం గురించిన ఆలోచనలు మనసును ముసురుకుంటున్నై,

శంకరం, రఘు, తను— ముగ్గురు విడిపోని 'ట్రయో !' 'త్రివేణి' అని నవ్వుతూ వుండేవాళ్లు—లెక్చరర్స్ కొందరు. ఐతే, తమ ముగ్గురివీ మూడురకాల జీవన విధానాలు, మూడు విభిన్న దృక్పథాలు! అన్నివిధాలా మూడు తెగలకు చెందినవాళ్లు!

శంకరం ఛైర్మన్‌గారబ్బాయి. నోట్లో వెండి చెంచాతోపుట్టి, ఆతర్వాత వెండి ఫోర్కులు వాడటానికి అలవాటుపడిన అదృష్టవంతుడు. తల్లిలేని పిల్లవాడుగా, వాళ్ల నాన్నగారి గారాబాన్ని అమితంగా అనుభవించి పెరిగినవాడు. జీవితాన్ని తన్నెయ్యటమే బ్రతుకు పరమార్థమనే సూత్రాన్ని నిర్వచిస్తూ, ఆచరణలో పెట్టిన వాడు. ఆ రోజుల్లో— 'కాలేజ్ బ్యూటీ' వసంతనే పెంపుడు పిల్లిలా తన చుట్టూ తిప్పుకోగలిగిన నేర్పరి. ఆ పిల్లతో వ్యవహారం సాగించి, పీకలమీదికి తెచ్చుకున్నాడని తామంతా ఎంతగానో 'వర్రీ' అయిపోతే, 'ఆఁ, ఇంతమాత్రానికే కంగారా' అని తేలిగ్గా పెదవి విరిచేసిన ఘనుడు. చివరికి, ఆ పిల్లదే తప్పని ఆమె తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి వాళ్లచేత 'అపాలజీ' చెప్పించుకున్న మగధీరుడు !

శంకరం జీవితం రఘు జీవితం సరిగ్గా బొమ్మా బొరుసులాంటివి. శంకరం బ్రతుకు వెన్నెలలాటిదైతే, రఘు బ్రతుకొక నీడవంటిది.

వారాలు చేసుకుంటూ గడుపుతూవుంటే రఘుని చూస్తుంటే—తనకెందుకో గర్వం కలిగేది. ఎన్నోరకాల కుటుంబాల్లో; ఎంతో మంది గృహస్తులతో, గృహిణులతో, వాళ్ల పిల్లల్తో 'అడ్జస్ట్' అయి పూటలు గడపగలగటం మనిషి శక్తియుక్తులకు, సహనానికే పరీక్షగా భావించేవాడు తను. వాటిన్నిటినీ తన స్వంతం చేసుకున్నవాడు రఘు. అలాగే, స్కాలర్‌షిప్‌ల భిక్షతో చదువు సాగించిన రఘు- నిచ్చెన మెట్లన్నీ ఒపిగ్గా ఎక్కినవాడేగాని పైకి చేరగలిగేది! ఎవరికీ ఏమీకాని పిచ్చి మొక్కలాంటి రఘు చిత్రంగా తనకూ, శంకరానికీ మిత్రుడైనాడు.

ఇక తను ! ఏ విలక్షణత: ప్రత్యేకతా లేని జీవితం తనది. మామూలు మధ్య తరగతివాడు. తనకు జీవితం గురించి ప్రత్యేకమైన ఆశలు, కలలు వుండేవికావు జీవితం తనకేమిస్తుందో దాన్ని అందుకు ఆనందించగలిగిన స్వభావాన్ని అలవరుచుకున్నవాడు. జీవితం తనకు గొప్ప అదృష్టాన్నే ప్రసాదించింది అనుకూలవతియైన భార్య—రాజ్యం ! జీవితావసరాలు గడవటం కంటే కొంచెం హెచ్చుగానే ముట్టజెప్పే—ఉద్యోగం !

అసంకల్పంగా ఏక్సిలరేటర్‌మీది పాదం ప్రక్కకి తప్పుకుంది. బ్రేక్‌నొక్కేను సర్రుమంటూ ఆగిందికారు.

ఎవరో బిచ్చగాడు. కర్రసాయంతో రోడ్డు దాటుతున్నాడు.

చలిగాలి రివ్వున వచింది కారు 'విండోస్' మూసేసాను. బ్రిడ్జిక్రిందికి వెళ్లిపోయాడు, బిచ్చగాడు.

వానజల్లు మొదలైంది. వైపర్స్‌ని 'ఆన్' చేసి కారుడ్రైవ్ చేయసాగేను

దారికి అడ్డంగా వెళ్లిన బిచ్చగాణ్ణి తలచుకుంటే నాకో సంఘటన గుర్తుకొచ్చింది.

'థర్డ్‌యియర్'లో కాబోలు. శంకరం ఊళ్లోలేడు తనూ, రఘూ సెకండ్‌షో చూసి రూమ్‌కి వస్తున్నారు ఇలాగే సన్నని తుంపర పడుతోంది, రుమాళ్లు తలమీగ వేసుకుని నడుస్తున్నారు. రిక్షాలో వెళ్లిపోదామన్నాడు తను. రఘుమాత్రం. 'ఈ జల్లుకే ఏం ముక్క మొలిచిపోము, నడిచి వెళ్దాం. పైగా నాకిలాంటి తుంపరలో నడవటమంటే మంచి హుషారు. అదుగో మాణా— వీధిదీపాలమీద జలతారు తెరలా మెరుస్తున్న నీటిబిందువులు; ఉండుండి క్రిందికి జారుతున్న ఒక్కొక్క నీటిచుక్క —వీటిని చూస్తూ సరదాగా వెళ్లొచ్చు, అని ఏదో భావ సమాధిలో మునిగినట్టు చెప్పసాగేడు. రఘు మాట కాదనలేపోయాడు తను.

ఓవర్‌బ్రిడ్జి దాకా నడుస్తున్నారు తాము చిన్నకారొకటి సర్రున దూసుకు వస్తోంది పైనుంచీ. కర్రసాయంతో ఓ ముసలమ్మ రోడు దాటుతోంది హఠాత్తుగా ఒక్క అంగలో ముందుకు దూకేడు రఘు. కారుకూడా ముందుకు దూకింది. ఒక్క క్షణంసేపు ఏం జరిగిందో తెలీలేదు ముసలామెను అవతలికినెట్టి ప్రమాదంమంచీ తప్పించగలిగేడు రఘు. కాని, తను తప్పుకునే లోగా కారుమీదికి వచ్చేసింది. రఘు పడిపోయాడు.

రఘు కుడికాలుకి 'ఫ్రాక్చర్' అయింది. కోలుకునేసరికి రెండునెలలు పట్టింది. రోజూ హాస్పటల్‌లో తనూ శంకరం చిరాకు పడేవాళ్లు, 'వెధవ పరోపకారం — కాలు విరిగింది' అంటూ. రఘు సన్నగా నవ్వేవాడు , 'పాపం ఆ ముసలామెకు ప్రమాదం తప్పింది, పైగా గుడ్డి బిచ్చగత్తె' అని తృప్తిగా ఊపిరి పీల్చుకునేవాడు.

తాము విడిపోయి పదేళ్లు దాటినై

రఘు ఇప్పుడెక్కడ వున్నాడో, ఏం చేస్తున్నాడో ?—

శంకరం మంత్రిగా రాజకీయాల్లో [illegible] తున్నట్టు ఆమధ్య విన్నాడు తను !

కాలగర్భంలో ఎన్నోఏళ్లు మరుగున పడిపోయినా, తామందరి ఉనికీ విశేషం—ఒకరి సంగతి మరొకరికీ తెలియక పోయినా—ఆ మిత్రులు నంఘటనలు సంభవాలూ జ్ఞప్తికివస్తే—మనస్సెంత హాయిని పొందుతుంది ? హృదయం ఎంత అవ్యక్తమైన ఆనందంతో పొంగిపోతుంది ?

సృష్టిలో తియ్యనిది — స్నేహమని ఇందుకనే అన్నారు [illegible]

—పోర్టికోలోకి వచ్చి ఆగింది కారు. ఈ అసంకల్ప చర్యకు ఆశ్చర్యపోతూ కారు దిగేను.

'ఇంత లేటయిందేమండి ?' అంటూ గుమ్మంలోనే ఎదురైంది రాజ్యం.

సన్నగా నవ్వుతూ లోపలికి దారితీసేను సోఫాలో కూర్చుని బూట్ల లేసులు తీస్తుంటే, నాకెదురుగా కూర్చుని అదోలా నాకేసి చూడసాగింది, రాజ్యం

'ఏమిటే, అంత గుర్రుగా చూస్తున్నావ్ ? కోపం వచ్చిందా ?' అడిగేను

'అవును, నాకు మిమ్మల్ని చూస్తుంటే మండిపోతోంది' అంది బుంగమూతి పెట్టుకుని, కుర్చీలో అస్థిమితంగా కదుల్తూ.

'ఎందుకు ?' రాజ్యంకోపం చూస్తుంటే నాకు ముచ్చటగా వుంది

'ఎందుకా — దొరగారిని ఇప్పటిదాకా వెంట తిప్పుకున్న ఫ్రెండెవరా—అని,'

నేను నవ్వుకున్నాను రాజ్యంకు తెలుసు —ఎవరో వో మిత్రుడు కనపడకపోతే ఆరింటికే గూటికి చేరుతానని 'ఎందుకలా నవ్వుతా'రన్నట్లు కళ్లు చికిలించింది, రాజ్యం.

# వాళ్లిద్దరూ—నేనూ!

'రాజారావ్ గుర్తున్నాడుకదూ, అతను కనపడ్డాడుకాని, అతను కారణంకాదు—నా ఆలశ్యానికి.'

'మరి ?'

సోఫాలో వెనక్కు వాలిపోతూ అన్నాను, 'ఇవాళ పదోతారీఖు.'

రాజ్యం ఠక్కున సోఫాలోంచీ లేచింది. 'ఐయామ్ సారీ—మర్చిపోయాను' అంటూ నొచ్చుకుంది. హడావిడిగా నాదగ్గరసా వచ్చింది కోటూ, షర్టు అందుకుంది' త్వరగావెళ్లి మొహం కడుక్కురండి. క్షణంలో భోజనం సిద్ధంచేస్తా' అంటూ గబగబా లోపలికి వెళ్లిపోయింది.

నేను సన్నగా నవ్వుకున్నాను. ఇందుకనే రాజ్యంని తలచుకుంటే ఒక్కొక్కప్పుడు నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. ప్రతి నెలా పదోతేదీన రాజ్యం నాపట్ల వర్షించే అనురాగం, కనపరిచే శ్రద్ధ—చెప్ప నలవి కానివి ఐదేళ్లక్రితం ప్రారంభమైన ఒప్పందం—ఈనాటివరకూ మా దాంపత్యంలో ఏ పొరపొచ్చాలూ రాకుండా కాపాడుతోంది. ఆ ఒప్పందం ప్రకారం ప్రతినెలా పదోతేదీన మాత్రం నేను మందు పుచ్చుకుంటాను. అంతే – మర్నాటినుంచీ మళ్లీ బంద్. ఇందుకు రాజ్యం మన స్ఫూర్తిగా సమ్మతించింది. ఇదివరకు మేమున్నవూళ్లో లేడీస్ క్లబ్ మెంబర్లకి కొందరికి సంగతితెలిసి చిత్రవిచిత్రంగా మాట్లాడుకున్నార్ట—రాజ్యం గురించి. ఆ విషయాలు చెప్పి తేలిగ్గా నవ్వేసింది, రాజ్యం. 'భర్త అభిరుచులకూ, హాబీలకూ అడ్డుచెప్పటల – అర్ధాంగి హక్కేమీకాదు. ఐతే అవి తన ఉనికికి ప్రమాదం తెచ్చిపెట్టకుండా చూసుకోవటం కూడా ముఖ్యమే ననుకోండి !' అంటుంది రాజ్యం. ఆమె ఎంత అణకువగా ఈ మాటల్ని అంటుందో, నాకు అంతగా గర్వం పొంగుతూ వుంటుంది. లోకంలోని భార్యలంతా రాజ్యంలాంటి వారైతే, కుటుంబ సౌఖ్యానికి కొరతే వుండదేమో !

'మీల్స్ రెడీ, మాష్టారూ !' అన్న పిలుపుకు ఉలిక్కిపడి లేచేను.

భోజనం చేస్తున్నంతసేపూ రాజారావ్ గురించీ తాగుడు అలవాటు గురించీ తెగవాగించేసింది రాజ్యం.

—మర్నాడు,

నా డిపార్ట్‌మెంట్‌కు వెళ్లేను స్టాఫ్‌తో పరిచయం పూర్తయింది. చివరి సీటు దగ్గరికివచ్చి ఆగేరు, అందర్నీ పరిచయం చేస్తున్న పి. ఏ—ఆనందంగారు ఆయన వయస్సు మళ్లినవాడు, సౌమ్యుడు. ఆసీటు ఖాళీగావుంది,

ఆనందంగారు గట్టిగా నిట్టూర్చేరు 'ఈ సీటు లక్ష్మిది, సార్. ఆమె నెల రోజుల్నుంచీ సెలవులోవుంది ఆమె భర్తకు ఆరోగ్యం బాగాలేదు, ప్రస్తుతం హాస్పటల్లో వున్నాడు'—చెప్పేరు.

మౌనంగా ఛాంబర్స్‌లోకి నడిచేను.

—పన్నెండు గంటలవుతుండగా, ఆఫీసులో కలకలం బయల్దేరింది. అంతా ఏదో హడావిడి. ఒకరితో ఒకరు పెద్దగా మాట్లాడుకోసాగేరు. నాకు అర్థంకాలేదు.

ఇంతలో ఆనందంగారు ఛేంబర్స్‌లోకి వచ్చేరు. 'లక్ష్మి అని చెపితినే—ఆమె భర్త పోయాట్ట. చూసిరావటానికి వెళ్దామనుకుంటున్నారు, మనవాళ్లంతా. మీ పర్మిషన్...'



'అలాగే' అప్రయత్నంగా అన్నాను

నా మనస్సెందుకో కలుక్కుమంది. ఆఫీసులో ప్రవేశించిన రోజునే ఇలాంటి దురదృష్టకర సంఘటన జరిగిందేమా అనే బాధ కలిగింది—అందునా ఒక ఉద్యోగినికి.

మరుక్షణం నేనూ లేచాను.

—కారులో చాలామంది చోటు చేసుకున్నారు.

లక్ష్మికి ముగ్గురు ఆడపిల్లలు. భర్త పక్కా తాగుబోతు. సంసార నిర్వహణ బాధ్యత అంతా ఆమెదే. తాగుడు ఎక్కువై రక్తంపడుతున్న స్థితిలో అతన్ని హాస్పటల్‌లో చేర్చేరు. నెలరోజుల్నుంచీ పగలూ రాత్రీ హాస్పటల్‌లోనే వుంటూ అతనికి పరిచర్యలు చేస్తున్నది లక్ష్మి.

లక్ష్మి గురించి ఆనందంగారు చెప్పిన వివరాలు—యివి

'హాస్పిటల్ చేరేము.

శవానికి చుట్టూ మనుషులు పక్కగా కూర్చుని ఏడుస్తున్నారు - పిల్లలు ముగ్గురూ. పమిటకొంగు నోటికి అడ్డంగా వుంచుకుని, భర్త శవంమీదికి వంగి రోదిస్తోంది ఆమె.

హృదయ విదారకమ్మైన దృశ్యం.

ఆనందంగారు లక్ష్మి దగ్గరగా వెళ్లేరు ఆమె ప్రక్కనే కూర్చుని అనునయంగా ఏదో అన్నారు.

ఆమె ప్రక్కకు తిరిగి బావురుమంది.

నేను అదిరిపడ్డాను! మెదడులో నరాలన్నీ కలకబారినట్లైంది కలో నిజమో అర్థంకాలేదు. ఆమెకేసి మరోసారి పరీక్షగా చూసినై—నా కళ్లు.

లక్ష్మి—

ఆమె—ఆమె వసంత! ఉరఫ్ వసంత లక్ష్మి.

'వసంత—వసంత'...నా పెదవులు అస్పష్టంగా పలికేయి ఆమె నాకేసి చూసి పైట చెంగును నోటికి అడ్డం వుంచుకుని దుఃఖించసాగింది.

వసంత పరిస్థితికి తల్లడిల్లిపోయేను. శంకరం వ్యవహారం జరిగిన తర్వాత వసంతావాళ్లు ఆ వూరు వదలి వెళ్ళిపోయేరు ఆ తర్వాత వసంత వివాహం జరిగిందన్నమాట. అనేక ప్రశ్నలు నా మేధస్సును తొలిచివేయసాగినై,

క్షణాల తర్వాత శవంమీది గుడ్డని తొలగించి నావైపు అర్ధవంతంగా చూసింది వసంత.

అటుకేసి చూస్తూనే అదిరిపడ్డాను. మరణించిన వ్యక్తి—రఘు!

గుండెలు పిండినట్లైంది. నా కళ్లు సజలాలైనాయి.

వసంత భర్త రఘు!

రఘు తాగుబోతా?—

నా మెదడు మొద్దుబారిపోతోంది.

ఆనందంగారిని పిలిచి కావలసిన ఏర్పాట్లు చెయ్యమని, చూపులతోనే వసంతకు నా సానుభూతి తెలిపి వచ్చేశాను.

—రఘు గురించిన వేదనతో ఇరవై రోజులు—బరువుగా గడిచినై.

ఈ ఇరవైరోజుల్లోనూ నేను రెండుసార్లు వసంత ఇంటికి వెళ్లేను. మొదటిసారి వెళ్లినప్పుడు ఇంటినిండా బంధువులున్నారు. వసంతతో వివరంగా ఏవీ మాట్లాడే అవకాశం కలగలేదు

రెండవసారి ఆమే తన కధని చెప్పింది.

'శంకరం ప్రవర్తనతో జీవితంమీదే విరక్తి కలిగింది నాకు. ఆత్మహత్యకు ప్రయత్నించి అమ్మకు పట్టుబడ్డాను ఆమె నన్ను కడుపులో పెట్టుకు కాపాడింది.



మంగళగిరి గాలిగోపురం (ఫొటో: శ్రీమతి ఐ. ఉమారాణి)

నాన్నమాత్రం నా మొహంకేసి కూడా చూసేవాడు కాదు. చివరికి అమ్మ పట్టు వలనే ఆ పూటు మారేను. నా మధ్యలోనే ఆగింది. ఆ తర్వాత రోజులకు—హఠాత్తుగా—వారొజా— మా యింటికి వచ్చేరు. అప్పటికి పరీక్షలు అయిన్నై. సీతంతా ఎవరింటికి వెళ్లిపోయారు.'

అవును. ఆ తర్వాతే రఘు సంగతి నాకు తెలీదు.'

అమ్మా నాన్నతో మాట్లాడేరు. పెళ్ళి చేసుకుంటానన్నారు. 'నాకు వసంత కథ చెప్పనక్కర్లేదు. నేనేదో ఉపకారం పని చేస్తున్నాననిగాని, త్యాగం చేస్తున్నాననికాని భావించకండి. కేవలం మామూలు మనిషిగా ఇలా నిర్ణయించుకున్నాను-' అన్న వారిమాటలు విని మంతా వారికి మనస్సులోనే ధన్య వాదాలర్పించేను. మా వివాహం జరిగింది ఆ తర్వాత వారి ప్రోద్బలంతోనే బియ్యే పూర్తి చేశాను. ఇద్దరమూ ఉద్యోగం చేస్తూ బ్రతుకును ప్రశాంతంలా చేసు కున్నాం. రెండేళ్లనుంచీ ఈ యింటికి శని పట్టింది; నా జీవితానికే గ్రహణం పట్టింది.' కంఠం పూడుకుపోయింది. 'భార్యనై

# వాళ్ళిద్దరూ—వేమా!

పూటి, నాలివి వారించటానికి కూడా ప్రయత్నించక పోవటం — నేను చేసిన పొరపాటైన నేరం. అయనమీది విశ్వాసం నా పొరు నొక్కేసింది. ఆ బలహీనతే నాకు శాపమై పోయింది వసంత మరి మాట్లాడలేక పోయింది.

'తాగుడంటే అసహ్యించుకునే రఘు తాగుబోతుగా ఎలా మారిపోయాడు ?' అడిగేను.

'దానికి సమాధానం తెలిస్తే—వారిస్థితికి రానీయకుండానే చూసుకునేదాన్ని.' వెక్కుతూ చెప్పింది.

ఆ విషయంగురించి ఇంకా ప్రశ్నించి వసంత మనస్సు క్షోభపెట్టటం యిష్టం లేక, సంభాషణ మార్చేను. వసంత సెలవు గురించి మాట్లాడి వచ్చేశాను.

—ఆ తర్వాత, నాలుగు రోజులకు,

లోకల్ టపాలో వసంతనుంచీ కవ రొకటి వచ్చింది. ఆత్రుతగా తీసి చదివేను.

మూర్తిగారు, మీ ఎదుటపడి చెప్పలేక ఇలా జాబు వ్రాస్తున్నాను. మరోలా అనుకోకండి.

ఈ పరిసరాలు, మిత్రులు, సహోద్యోగులు —వీరందరిమధ్యా ఒకప్పుడు నేను వస లక్ష్మిలా కళకళలాడేను. పూలమ్మిన వూళ్లో పుడకలమ్ముకుని తట్టుకోలేను. మీరందరు నాపై చూపే సానుభూతికీ, నాపిల్లలపై చూపే జాలికీ — రోజురోజుకీ మీకు నా ఋణాన్ని పెంచుకోలేను. అందుకని, దయ చేసి నన్ను మరో బ్రాంచికి మార్చండి. నేను పనిచేస్తున్న ఆఫీసుకు మీరే అధికారిగా రావటం — చిత్రమైన సంఘటన, నాకీ ఉపకారం చెయ్యండి. ఇందుతోపాటు నా 'రిక్వెషన్' పంపుతున్నాను.

పోతే, మరో సంగతి. మీరు ఆరోజున అడిగిన ప్రశ్నకు సమాధానం—వారి పాత డైరీలు తిరగేస్తుంటే వారొజా దినచర్యలో దొరికింది. ఆ కాగితాన్ని చించి పంపు తున్నాను. చూడండి. వారి ఆప్త మిత్రులుగా మీరీ విషయం తెలుసుకోదగినవారు. పైగా ప్రత్యేకించి మీరు దీనిని గురించి ప్రశ్నించారు కూడా. కనుక తెలుపు తున్నాను. —వసంత'

రఘు డైరీలో కాగితాన్ని చూసేను. బాగా పాతబడిన కాగితం. అక్షరాలు కూడా కలగాపులగంగా వున్నై. మనస్సు చదువు కుంది.

'ఈమధ్య 'వెట్ పార్టీ'లు ఎక్కువై నాయి. 'ఫ్యాషన్‌కి తాగటం నాకు సుత రామూ ఇష్టంలేదు' అని ప్రతిసారీ నేననటం, మిత్రబృందం పరిహసించటం మామూలైపోయింది. రేపే జనవరి ఒకటి. ఫ్రెండ్సంతా పెద్ద పార్టీ ఏర్పాటు చేస్తు న్నారు. రేపు పార్టీలో నేను మందు పుచ్చుకోతలచుకున్నాను. అప్పుడెప్పుడో మూర్తి అన్నాడు, 'ఫ్యాషన్‌కి కాకపోతే ఆచారానికి తాగరా పూర్ ఫెలో' అని. తాగు డులో వున్న ఆనందమేమిటో పూర్తిగా అనుభవించి చూడటానికి, ఇకనుంచీ నేను ఆచారంగానే తాగాలని నిర్ణయించుకున్నాను. పర్యవసానం ఎలావున్నా సరే ఐ డోన్ట్ కేర్ ఇట్.'

ఏదో నేరం చేసినవాడిలా 'నెర్వస్'గా ఫీలయ్యాను. వొళ్లంతా చెమట పట్టేంది.

రఘు విచిత్ర మనస్తత్వం— నా వ్యక్తిత్వానికే ఒక సవాలయింది.

ఉన్నట్టుండి రాజ్యం— వసంత నా కళ్ల ముందు మెదిలేరు.

అవును—

రాజ్యం- వసంత! ఇద్దరూ భార్యలే!!

6—7—73

